# పరిసరాల శుభ్రతే ముఖ్యం

- కలెక్టర్ క్రాంతి వల్లూరు
- పటాన్‌చెరు ఏరియా దవాఖానలో తనిఖీ
- అందుతున్న వైద్యసేవలపై విచారణ



పటాన్‌చెరు ఏరియా దవాఖానలో మందులను పరిశీలిస్తున్న కలెక్టర్ క్రాంతి వల్లూరి

పటాన్‌చెరు/రామచంద్రాపురం, ఆగస్టు 9 : పరిసరాల శుభ్రతే ముఖ్యమని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. శుక్రవారం పటాన్‌చెరు ఏరియా దవాఖానాను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి అన్ని విభాగాలను పరిశీలించారు. దవాఖానాలో అందుతున్న సేవలను రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. దవాఖాన పరిసరాలు మరింత శుభ్రంగా ఉండాలని వైద్యాధికారిని ఆదేశించారు. కాన్పులు అధికంగా జరిగేలా చేడాలని సూచించారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు అధికంగా వ్యాపించే అవకాశం ఉండడంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం జీహెచ్‌ఎంసీ పరిధిలోని 112, 113 డివిజన్లలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. పటాన్‌చెరు అతిథి గృహంలో కలెక్టర్ మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు ఫాగింగ్ చేసి దోమలను నివారించాలన్నారు. రామచంద్రాపురం చెరువులో ఆయిల్‌బాల్స్‌ను కలెక్టర్ వదిలారు. పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ ఏరియా దవాఖానాలో ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, ఆర్సీపురం కార్పొరేటర్ పుష్ప నాగేశ్‌యాదవ్, ప్రత్యేకాధికారి దేవుజా, తహసీల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, దవాఖాన సూపరింటెండెంట్ శ్రీనివాస్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి



ఓపెన్ స్కూల్ ప్రవేశాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో వెంకటేశ్వర్లు

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 9: చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్ విధానం ఓ వరమని డీఈవో వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక డీఈవో కార్యాలయంలో ఓపెన్ స్కూల్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. 2024-25 విద్యా సంవత్సరానికి ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని తెలిపారు. సెప్టెంబర్ 10 వరకు ప్రవేశం పొందవచ్చన్నారు. 14 ఏండ్లు పైబడిన వారు, చదువు మానేసిన వారు ఓపెన్ పదో తరగతిలో ప్రవేశం పొందవచ్చని తెలిపారు. ఎస్సెస్సీ ఉత్తీర్ణులై 15 ఏండ్లు పైబడిన వారు ఇంటర్మీడియట్‌లో ప్రవేశం పొందవచ్చన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల్లో సంప్రదించి ప్రవేశం పొందాలని కోరారు. ఓపెన్ స్కూల్ విధానంలో ఉత్తీర్ణత సాధించిన సర్టిఫికెట్ రెగ్యులర్ విద్యా సర్టిఫికెట్‌తో సమానమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శంకర్, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ వెంకట్‌స్వామి, ఉపాధ్యాయులు ప్రసాద్, శ్రవణ్‌కుమార్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 90 రోజుల ఉచిత శిక్షణ

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 9 : తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉచిత నాన్ రెసిడెన్షియల్ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్టు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన బీసీ విద్యావంతులు, నిరుద్యోగ యువతకు సెప్టెంబర్ 1 నుంచి నవంబర్ 30 వరకు 90 రోజుల నాన్ రెసిడెన్షియల్ ప్రీ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాంను హైదరాబాద్, కుషాయిగూడలోని ఎల్జీ హోప్ టెక్నికల్ స్కిల్ అకాడమీ ద్వారా 100 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్టు వెల్లడించారు. హైదరాబాద్‌లో శిక్షణ పూర్తయిన తర్వాత అదే అకాడమీ ద్వారా ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు. శిక్షణ కాలంలో ఒక్కో అభ్యర్థికి నెలకు రూ.4వేల చొప్పున 3 నెలల పాటు ఉపకార వేతనం ఇస్తామన్నారు. 18 నుంచి 25 ఏండ్ల వారు ఎస్సెస్సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా ఉత్తీర్ణులైన అభ్యర్థులు శిక్షణకు అర్హులని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 24లోగా www.tgbcstudycircle.cgg.gov.in ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.5లక్షల లోపు ఉండాలన్నారు. ఎస్‌ఎస్‌ఈ మెరిట్ ఆధారంగా ఎంపిక ఉంటుందన్నారు. శిక్షణలో రిఫ్రిజిరేటర్, వాషింగ్ మెషిన్, డిష్‌వాషర్, ఏసీ రిపేర్, ఇన్‌స్టాలేషన్‌లో, టీవీ, ఓఎల్‌ఈడీ మానిటర్, మైక్రోవేవ్ ఓవెన్, వాటర్ ప్యూరిఫయర్ తదితర వాటిని నేర్పించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 08455-9949592991 ద్వారా లేదా జిల్లా స్టడీ సర్కిల్‌లో సంప్రదించాలన్నారు.

# నేడు బీసీ సత్యగ్రహ దీక్ష



దీక్ష వాల్‌పోస్టర్లను అవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్వీ, బీసీ సంఘాల నాయకులు

న్యాల్‌కల్, ఆగస్టు 9 : కుల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం ఈ నెల 10న ఇందిరా పార్క్ వద్ద బీసీ సత్యగ్రహ దీక్ష, ధర్నా కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు బీఆర్‌ఎస్వీ మండల మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ మారుతీ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మల్గి గ్రామంలో బీసీ సత్యగ్రహ దీక్ష వాల్ పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ దీక్షను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్, బీసీ సంఘాల నాయకులు శ్రీపాతి, అఖీల్ మియా, అర్జున్, కంటెప్ప, యాదప్ప, నగేశ్, అశోక్, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## వికసించిన బ్రహ్మ కమలం



న్యాల్‌కల్‌లో వికసించిన బ్రహ్మకమలం పూలు

న్యాల్‌కల్, ఆగస్టు 9 : మండల కేంద్రంలోని రామచందర్‌రావు-తలసీబాయి దంపతులు ఇంట్లోని చెట్టుకు గురువారం రాత్రి బ్రహ్మకమలం పూలు పూశాయి. దీంతో కుటుంబ సభ్యులతో పలువురు మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.

## సెట్విన్ చైర్మన్‌గా గిరిధర్‌రెడ్డి



గిరిధర్‌రెడ్డిని సన్మానిస్తున్న మాజీ మంత్రి చంద్రశేఖర్, నాయకులు

కోహీర్, ఆగస్టు 9: సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్, ట్రైనింగ్ ఇన్ ట్విన్ సిటీస్ కార్పొరేషన్ చైర్మన్‌గా శుక్రవారం హైదరాబాద్‌లోని పురానీ హవేలిలో బాధ్యతలు స్వీకరించిన గిరిధర్‌రెడ్డిని సన్మానించారు. సన్మానించిన వారిలో మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, నాయకులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధులు సోకకుండా చర్యలు తీసుకోవాలి



న్యాల్‌కల్ : రేజింతల్‌లో మొక్కలు నాటి నీరు పోస్తున్న జడ్పీ సీఈవో జానకీరెడ్డి

న్యాల్‌కల్, ఆగస్టు 9 : మండల పరిధిలోని గ్రామాల్లో సీజనల్ వ్యాధుల సోకకుండా చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈవో, జహీరబాద్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి జానకీరెడ్డి మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని రేజింతల్‌లో చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామంలోని పలు వార్డుల్లో పర్యటించారు. పల్లెప్రకృతివనం, డంపింగ్‌యార్డు, కుంటను పరిశీలించారు. అంతకుముందు రేజింతల్ సిద్ధివినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో డీఎల్పీవో అమృత, ఎంపీడీవో సురేశ్, ఏపీవో రంగారావు, మండల అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నాటిన మొక్కలను సంరక్షించాలి**

రాయికోడ్, అగస్టు 9 : నాటిన మొక్కలను సంరక్షించాలని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి జగదీశ్ అన్నారు. మండల పరిధిలోని రాయికోడ్,సింగితం,అల్లాపూర్ గ్రామ శివారులో ఉన్న గురుకుల పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో మొ క్కలు నాటారు. అనంతరం గురుకుల పాఠశాలను తనిఖీ చేసి, విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలోఎంపీడీవో షరీఫ్, ఎంపీవో అంజలీదేవి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జయలతరెడ్డి, ఉపాధి హామీ మండల అధికారి రమేశ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, నీరజ, ఈజీఎస్ ఈసీ విష్ణు, పంచాయతీ కార్యదర్శులు సంగమేశ్వర్, హనుమంతు పాల్గొన్నారు.

**దోమలను నివారిద్దాం**

కోహీర్, ఆగస్టు 9: దోమల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా మత్స్యశాఖాధికారి సుధాకర్ అన్నారు. మండలంలోని కవేలి గ్రామంలో గుంబుసియా రకం చేప పిల్లలను మురుగు నీటి కాల్వల్లో వదిలారు. ఈ చేప పిల్లలు దోమల గుడ్లు, లార్వాలతో పాటు పీపాలను కూడా తినేస్తుందన్నారు. ఆయన వెంట ఎంపీడీవో భారతి, శ్రీశైలం, కార్యదర్శి ప్రశాంత్, సంజీవ్, లాయి క్, తదితరులున్నారు.

## విద్యతోనే గిరిజనుల అభివృద్ధి



గిరిజన దినోత్సవంలో సంఘీభావం ప్రకటించిన నాయకులు

సంగారెడ్డి, ఆగస్టు 9 : విద్యతోనే గిరిజనుల అభివృద్ధి జరుగుతుందని, ఉన్నత విద్య చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆకాంక్షించారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత జిల్లా పరిషత్ కార్యాలయంలో గిరిజన సంక్షేమ సంఘం, గిరిజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జాతీయ గిరిజన దినోత్సవాన్ని జైపాల్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో గిరిజనులకు ఏదైనా సమస్య వస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మారుమూల పల్లెకైనా వెళ్లి వారి సమస్యలను పరిష్కరించే విధంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ కృషి చేస్తున్నదన్నారు. సమాజంలో మహిళలు ధైర్యంగా సమస్యలు ఎదుర్కొని ముందుకు సాగాలని, చదువుతోనే మహిళల అభివృద్ధి జరుగుతుందన్నారు. మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రాంబాబునాయక్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అరుణాబాయి, జిల్లా లీగల్‌సెల్ చైర్మన్ దేవిదాస్, మా ర్కెట్ కమిటీ చైర్మన్ రామచందర్ నాయక్, గిరిజ న విద్యార్థి సంఘం అధ్యక్షుడు రాజేందర్‌నాయక్, ప్రధాన కార్యదర్శి పూల్‌సింగ్‌నాయక్, నాయకు లు శుభన్‌సింగ్, మంజానాయక్, మాజీ జడ్పీటీసీ రాజు రాథోడ్, కల్యాణిబాయి, ప్రకాశ్‌నాయక్, దినేశ్‌నాయక్, శివాజీ, రాజు, కల్యాణ్, శంకర్, కిరణ్, రాజు, మదన్, సుభాష్ పాల్గొన్నారు.

## 12న పాలిటెక్నిక్‌లో స్పాట్ అడ్మిషన్స్

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 9: సంగారెడ్డిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చేరేందుకు ఈ నెల 12న స్పాట్ అడ్మిషన్స్ ఇస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ జానకీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఏ బ్రాంచిలో ఎన్ని సీట్లు ఉన్నాయనే వివరాలు నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచామన్నారు. పాలిసెట్ రాసిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. తర్వాత మిగతా అభ్యర్థులకు సీట్లు కేటాయిస్తామన్నారు. అడ్మిషన్ కోసం వచ్చే విద్యార్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలు, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ర్యాంకు కార్డు, 10వ తరగతి లేదా తత్సమాన విద్యార్హత మార్కుల మెమో, టీసీ, కులం సర్టిఫికెట్లతో పాటు రెసిడెంట్ సర్టిఫికెట్ తీసుకురావాలన్నారు.

## నూతన తహసీల్దార్‌గా తిరుమల రావు

ఝరాసంగం, ఆగస్టు 9 : నూతన తహసీల్దార్‌గా తిరుమల రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## ఫైలేరియాపై అవగాహన



మాట్లాడుతున్న డాక్టర్ మధుకర్

గుమ్మడిదల, ఆగస్టు 9 : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఫైలేరియా, నులిపురుగుల నిర్మూలనపై డాక్టర్ మధుకర్ వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లకు అవగాహన కల్పించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఫైలేరియా, నులిపురుగుల నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే కానుకుంట పీహెచ్‌సీ పరిధిలో గ్రామంలో వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి డెంగీపై అవగాహన కల్పించారు. వీరితో పాటు పీహెచ్‌సీ ఎంపీహెచ్‌ఈవో శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీసు

చౌటకూర్, ఆగస్టు 9: మండలంలోని శివంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శికి డీపీవో సాయిబాబా షోకాజ్ నోటీసును జారీ చేశారు. శుక్రవారం ఆయన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన డీపీవోకు ఎక్కడ చూసిన ఇండ్లల్లో నిల్వ నీరు కనిపించడంతో పంచాయతీ కార్యదర్శి సామల వేణుగోపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు పంచాయతీ కార్యదర్శి సామల వేణుగోపాల్‌కు షోకాజ్ నోటీసును జారీ చేస్తున్నట్లు డీపీవో ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీఈవో శ్రీకాంత్‌గౌడ్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## గంజాయి తరలింపు కేసులో ఇద్దరికి పదేండ్ల జైలు

నారాయణఖేడ్, ఆగస్టు 9 : గంజాయి తరలిస్తూ పట్టుబడిన కేసులో ఇద్దరికి పదేండ్ల జైలు శిక్షతో పాటూ రూ. లక్ష చొప్పున జరిమానా విధిస్తూ శుక్రవారం జిల్లా మొదటి అదనపు న్యాయస్థానం తీర్పు వెల్లడించినట్లు నారాయణఖేడ్ ఎక్సైజ్ సీఐ రఘునాథ్‌రెడ్డి తెలిపారు. 2015లో కల్హేర్ మండలం బీబీపేట్ వద్ద డీసీఎంలో 180కిలోల ఎండు గంజాయిని తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేయడంతో పాటు కంగ్టి మండలం బిబ్యానాయక్ తండాకు చెందిన జాదవ్ బలరామ్, నాగల్‌గిద్ద మండలం ఇరకపల్లికి చెందిన జాదవ్ మారుతిలను అరెస్టు చేశామన్నారు. ఈ మేరకు కేసు కోర్టు విచారణలో ఉండగా వాద ప్రదివాదనల అనంతరం నేరం రుజువు కావడంతో నిందితులకు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించిందన్నారు.



సంగారెడ్డి : పూజలు చేస్తున్న భక్తులు



సదాశివపేట : నాగుల పుట్ట వద్ద పూజలు చేస్తున్న మహిళలు

# భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

నాగుల పంచమి పురస్కరించుకొని శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. శుక్రవారం జిల్లాలోని ప్రధాన ఆలయాల్లో భక్తులు కోలాహలంగా నాగదేవత విగ్రహాలకు పూజలు చేశారు. పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. - న్యూస్ నెట్‌వర్క్, సంగారెడ్డి జిల్లా, ఆగస్టు 9



న్యాల్‌కల్ : పుట్టలో పాలుపోస్తున్న మహిళలు



రాయికోడ్: శాపూర్‌లో..



కంది: పుట్టలో పాలు పోస్తున్న భక్తులు

## ఆలయాల అభివృద్ధికి కృషి



విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

అమీన్‌పూర్ ఆగస్టు 9 : ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని కేవ స్‌ఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై,ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నర్సింహాగౌడ్, నాయకులు నీలం మధు, కౌన్సిలర్ కృష్ణ, సీనియర్ నాయకులు తులసీ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, జ్ఞానేశ్వర్, భిక్షపతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్లపై వ్యర్థాలు వేస్తే చర్యలు తప్పవు



కూరగాయల విక్రయ దారులతో మాట్లాడుతున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్

బొల్లారం, ఆగస్టు 9: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో వారాంతపు మార్కెట్లు నిర్వహించే రోడ్డు మార్గాల్లో కూరగాయల విక్రయదారులు ఇష్టారీత్యా వ్యర్థాలు వేస్తే చర్యలు తీసుకుంటామని శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ హెచ్చరించారు. స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై కమిషనర్ మంగతాయారు ఆదేశాల మేరకు శుక్రవారం ఆయన కూరగాయల విక్రయదారులను మందలించారు. కార్యక్రమంలో కూరగాయల విక్రయదారులు, స్థానికులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

బొల్లారం, ఆగస్టు 9 : మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు బీసీ కాలనీలో నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు జరుగుతున్నాయి. ఉత్సవాల్లో రాష్ట్ర కార్మిక నాయకుడు వరప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలమ్మ, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, మున్సిపల్ యువత నాయకుడు ప్రవీణ్ రె డ్డి, నాయకులు రమణయ్య, దుర్గావతి, దీనానాథ్, లఖన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం



కొత్త బస్టాడ్ ముందు రహదారిపై నిరసన తెలుపుతున్న నాయకులు

సంగారెడ్డి, ఆగస్టు 9 : కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ శుక్రవారం పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదుట ప్రధాన రహదారిపై పలు సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అఖిలభారత జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్లు, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు, కనీస పెన్షన్ రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్త ఉద్యమాలకు అన్ని వర్గాల కార్మికులు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు సాయిలు, రాజేందర్‌రెడ్డి, జయరాజు, నర్సింహులు రాజయ్య, ప్రవీణ్, బాబురావు, దత్తు, కృష్ణమూర్తి, రాజు, శివ, గోపాల్‌రెడ్డి, నర్సింహులు, అలీ, శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

## నాగదేవత ఆలయంలో ప్రతిష్ఠాపన ఉత్సవాలు



ముత్తంగిలో నాగదేవత ధ్వజస్తంభం ప్రతిస్ఠాపన

పటాన్‌చెరు, ఆగస్టు 9 : మండల పరిధిలోని ముత్తంగిలో నాగదేవత శివపంచాయతన సహిత ఆంజనేయస్వామి ప్రతిష్ఠాపన ఉత్సవాలు మూడు రోజుల నుంచి కొనసాగుతున్నాయి. శుక్రవారం నాగుల పంచమి కావడంతో భారీగా భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా మహిళలు పుట్టలో పాలుపోసి పూజలు చేశారు. నిర్వాహక కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు ఉపేందర్‌ముదిరాజ్, నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్,కుమార్‌గౌడ్, శ్రీనివాస్, అంజిరెడ్డి, సుభాష్‌చందర్, గడీల శ్రీధర్‌గౌడ్, లింగారెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, బాబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు స్తంభాలకు కేబుళ్ల తీగలు తొలిగించాలి



సమావేశంలో మాట్లాడుతున్న విద్యుత్ అధికారులు

సంగారెడ్డి, ఆగస్టు 9 : ప్రధాన రహదారుల పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలపై ప్రమాదకరంగా వేలాడుతున్న కేబుళ్ల తీగలు, నెట్ తీగలను తొలిగించాలని ఏడీఈ లక్ష్మారెడ్డి ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని విద్యుత్ ప్రధాన కార్యాలయంలో కేబుల్ ఆఫరేటర్లు, నెట్ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. విద్యుత్ స్తంభాలకు బిగించిన తీగలను వారం రోజుల్లో తొలిగించాలన్నారు. నిబంధనల ప్రకారం ప్రత్యేక స్తంభాలపై ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమావేశంలో ఏఈలు సంతోశ్‌పవార్, బి.సంతోశ్, రాజేశ్, రాజేశ్వరస్వామి, ఎజాజ్ అహ్మద్, మురళిమోహన్‌తో పాటు అన్ని కేబుల్ ఆపరేటర్లు, నెట్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## 'గురుకులం' తనిఖీ




సమీకృత హాస్టల్‌ను తనికీ చేస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

నారాయణఖేడ్, ఆగస్టు 9 : పట్టణంలోని జూకల్ శివారులోని సమీకృత వసతి గృహంతో పాటు బీసీ గురుకుల విద్యాలయాన్ని శుక్రవారం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సందర్శించారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పరిసరాల శుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఆయన వెంట ఆర్డీవో అశోక చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్, స్వరూప్ శెట్కార్ ఉన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కల్హేర్, ఆగస్టు 9: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణఖేడ్ ఉప వైద్యాధికారి సంధ్యారాణి సూచించారు. కల్హేర్‌లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె శుక్రవారం సందర్శించారు. కార్యక్రమంలో దవాఖాన వైద్యులు అనిల్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ భాస్కర్, మాణిక్యం, స్టాఫ్ నర్సులు, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## 271 మందికి కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, ఆగస్టు 9 : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి 271 మంది కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్లు రంగారెడ్డి, సంగ్రం తదితరులు పాల్గొన్నారు.

**ర్యాలమడుగులో..**

నిజాంపేట్, ఆగస్టు 9 : మండల పరిదిలోని ర్యాలమడుగుకు చెందిన మల్లేశానికి దవాఖాన ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.8500 చెక్కును శుక్రవారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భుపాల్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మాణిక్‌రెడ్డి, రైతు బంధుసమితి మండల మాజీ అధ్యక్షుడు సురేశ్‌గౌడ్ ఉన్నారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు



ఖేడ్‌లో విధులు బహిర్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

నారాయణఖేడ్, ఆగస్టు 9 : న్యాయవాద దంపతులు అమృతరావు, కవితలపై జనగాం పోలీసుల దాడిని నిరసిస్తూ రాష్ట్ర ఫెడరల్ బార్ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నారాయణఖేడ్‌లో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సారెడ్డి, కా ర్యదర్శి లక్ష్మన్‌రావు, న్యాయవాదులు భోజిరెడ్డి, మారుతిరెడ్డి, సంగమేశ్వర్‌రెడ్డి, సుధాకర్, శేషరావు, విష్ణు, రాజు, ప్రశాంత్ పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General public is hereby informed that, my client Mohammed Masthan S/o. Late. Md. Yousuf Ali is the absolute owner and possessor of all that the Residential House bearing No.3-64/1, Assessment No.324, admeasuring area 102.77 Sq.Yds., with a Plinth area of 900 Sq.Fts., in the Ground Floor, Roof covered with R.C.C., Situated at Ganapathi Gudem Village, Under the Gram Panchayat Limit of Pocharam Grampanchayat, Patancheru Mandal, Sangareddy District having acquire the same house property from his Mother Smt. Ismail Bee W/o. Late. Md. Yousuf Ali, vide Regd. Gift Deed No.18423 of 2024, dated 03-07-2024 and the same document was properly executed and registered before the office of the Sub-Registrar, Patancheru (R.O). My client is further informed that now my client going to obtained loan from Au Small Finance Bank, Sangareddy Branch in respect of the above house property and in this regard my client declare that his Mother Smt. Ismail Bee W/o. Late. Md. Yousuf Ali having only legal heirs i.e. my client 1. Mohammad Masthan, 2. Mohammad Mahboob (son) 3. Mohammad Mujeeb (son) and 4.Smt. Parveen Begum W/o. Md. Dasthagir and the above legal heirs not having any objection for the above loan. My client further inform that any other person or persons having any interest or objections with regard above transaction in respect of the above house property, they will contact to my client counsel within 7 days from the date of publication and take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no party claims objections disputed in respect of above said house property.

**SCHEDULE OF PROPERTY**

All that the Residential House bearing No. 3-64/1, Assessment No.324, admeasuring area 102.77 Sq.Yds., with a Plinth area of 900 Sq.Fts., in the Ground Floor, Roof covered with R.C.C., Situated at Ganapathi Gudem Village, Under the Gram Panchayat Limit of Pocharam Grampanchayat, Patancheru Mandal, Sangareddy District and bounded on: East By : Steps of Bavi, West By : House of Syed Jhani, North By : 12'C.C. Road, South By: House of Md. Mahaboob.

Sd/- **Muqthar Ahamed,** B.A., LL.B,
Advocate, Shanthi Nagar, Zaheerabad Town,
Sangareddy District-502220.
Cell No. 9948035652